క్లుప్తంగా

నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఫైర్ ఆఫీసర్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్

మంథని: అగ్నిమాపక వారోత్సవాలు సోమవారం నుంచి ఈ నెల 20వరకు నిర్వహించనున్నట్లు మంథని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శివశంకర వరప్రసాద్ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పెండ్రు రమ, ఇతర మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని ఫైర్ ఆఫీసర్ తెలిపారు. ఎల్ఎఫ్ఎం దేవేందర్, ఎఫ్ఎంలు నరేందర్, సతీశ్, డీవోపీ రమేశ్, హోంగార్డు నాగరాజు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి శివారు గుండంకట్ట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో అమర్‌నగర్ ఫీడర్ మరమ్మతు పనుల కారణంగా సోమవారం ఉదయం 7గంటల నుంచి 9 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ జగదీశ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రాజ్యాంగంపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు

కమాన్‌పూర్: రాజ్యాంగంపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ అన్నారు. అంబేడ్కర్ దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో అన్నివర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత అంబేడ్కర్‌దేనని, మహనీయుల చరిత్ర ప్రజలకు తెలియాలని అంబేడ్కర్ దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పూదరి సత్యనారాయణ, ఉప్పరి శ్రీనివాస్, కొండ వెంకటేశ్, బొమ్మగాని అనిల్, గుర్రం లక్ష్మిమలు, సాయికుమార్, బాలకృష్ణ, రామ్మూర్తి, తోట రాజ్‌కుమార్, తగరం శంకర్‌లాల్ పాల్గొన్నారు.


బేగంపేటలో బీరన్న ఉత్సవాలు



బీరన్న ఉత్సవాల్లో శ్రీనుబాబు

రామగిరి: మండలంలోని బేగంపేట గ్రామంలో నిర్వహిస్తున్న గంగాదేవి బీర్నన కొలుపు ఉత్సవాలలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు ఆదివారం పాల్గొని మొక్కులు చెల్లించారు. బీరన్న దేవుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్, నాయకులు కొరుకొప్పుల తుల సీరాం, ఆరెల్లి కొమురయ్య, మల్లయ్య, సందెల కుమార్, శ్రీరాముల కుమార్, ఉదరి కుమార్, మాదాసు శ్రీనివాస్, తీగల రాయమల్లు, బొజ్జ శ్రీనివాస్, మోహన్ పాల్గొన్నారు.

మూలసాలలో పోచమ్మ బోనాలు



బోనాలతో గీత కార్మికులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం మూలసాల గ్రామంలో ఆదివారం పోచమ్మతల్లి బోనాలు ఘనంగా జరుపుకున్నారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో గీతకార్మిక కుటుంబీకులు ప్రదర్శనగా పోచమ్మ ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించారు.

బిందేశ్వరి ప్రసాద్‌కు నివాళి

మంథని: మహనీయుడు బిందేశ్వరి ప్రసాద్ మండల్ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మంథనిలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు మాట్లాడుతూ బీపీ మండల్ ఓబీసీ సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. నాయకులు తగరం శంకర్‌లాల్, బెల్లంకొండ ప్రకాశ్ రెడ్డి, ఆరెపల్లి కుమార్, ఆకుల రాజబాబు, కనవేన శ్రీనివాస్, వేముల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రోజువారీ సంతకు మోక్షమెన్నడు?

- అసంపూర్తిగా మార్కెట్ షెడ్లు
- ఏడేళ్లయినా అందుబాటులోకి రాని వైనం
- పట్టించుకోని, అధికారులు, ప్రజాప్రతినిధులు



అసంపూర్తిగా మార్కెట్ షెడ్ల నిర్మాణం

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీ, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తాజా కూరగాయలు అందించాలన్న ఉద్దేశంతో రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ, తెలంగాణ చౌరస్తా వాటర్ ట్యాంక్ వద్ద గల స్థలాన్ని రోజువారీ సంతకోసం కేటాయించారు. గత 2018లో అప్పటి ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ డెయిలీ మార్కెట్ నిర్మాణం కోసం దాదాపు రూ.65లక్షల నిధులతో శంకుస్థాపన చేశారు. అయితే మధ్యలో పనులు ఆగిపోవడంతో అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తిరిగి పనులు ప్రారంభించారు. మార్కెట్ షెడ్లు నిర్మించి వదిలేశారు. మార్కెట్ చుట్టూ ప్రహరీ నిర్మించకపోవంతో పగలు, రాత్రి అనే తేడా లేకుండా షెడ్లపై మద్యం సేవిస్తున్నారని స్థానిక ప్రజలు అంటున్నారు. మార్కెట్ షెడ్ల చుట్టూ ముళ్లపొదలు, చెత్తచెదారం పెరిగిపోయింది. అక్కడ మద్యం తాగేవాళ్లు కొందరు మూత్ర విసర్జన చేయడంతో సంతకు పక్కన ఆనుకొని ఉన్న చౌరస్తాకు వెళ్లే ప్రధాన రోడ్డుపై వెళ్లే వాహనదారులు దుర్వాసన వస్తోందని వాపోతున్నారు. అధికారులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చొరవ తీసుకొని రోజువారీ సంత నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రహరీ నిర్మించాలి



అన్ని రకాల తాజా కూరగాయలు ఒకే చోట లభించడం కోసం నిర్మించిన రోజువారీ సంతను పూర్తి చేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి. మార్కెట్ చుట్టూ ప్రహరీ నిర్మించేలా చర్యలు తీసుకోవాలి.

– పి.పద్మ, యైటింక్లయిన్‌కాలనీ

అధికారులు పట్టించుకోవాలి



ఏడేళ్ల నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతోనే డైలీ మార్కెట్ అందుబాటులోకి రాలేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మార్కెట్‌కు అనుకూలంగా నిర్మాణం చేసి రోజువారీ సంతను అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలి. – కె.కల్పన, స్థానికురాలు

మూడునెలల్లో అందుబాటులోకి తెస్తాం

గతంలో వేసిన టెండర్ నిధులు సరిపోలేదు. ప్రస్తుతం మరికొన్ని నిధులు అవసరం రావడంతో రోజువారీ సంత నిర్మాణం కోసం నూతనంగా టెండర్ పిలుస్తాం. మిగిలిన నిర్మాణ పనులను పూర్తి చేసి రెండు మూడు నెలల్లోనే అందుబాటులోకి తెస్తాం.

– అరుణశ్రీ, రామగుండం కమిషనర్

నేడు మచ్చుపేటలో మంత్రి పర్యటన

- పలు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపనలు



బహుగుళ్లకు పూర్తయిన సీసీరోడ్డు

ముత్తారం: గ్రామాల్లో మౌలిక వసతులు, మోడల్, కస్తూర్బా పాఠశాలల అభివృద్ధి పనులు, ప్రధాన రహదారులు, సీసీరోడ్ల నిర్మాణాల కోసం ప్రభుత్వం రూ.కోట్లు మంజూరు చేసింది. మండలంలోని మచ్చుపేటలో సోమవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పూర్తయిన అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపనలు చేయనున్నారు. ముత్తారం మండలానికి రూ.కోట్ల నిధుల మంజూరుతో మంచి రోజులు వచ్చాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బహుగుళ్లకు సీసీరోడ్డు పూర్తి

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శాసనసభ ఎన్నికల సమావేశాన్ని, ప్రచారాన్ని మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలం మచ్చుపేటలో ప్రారంభించారు. కలిసొచ్చిన మచ్చుపేటలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే మంత్రి అపర కాశీగా ప్రఖ్యాతి ఉన్న బహుగుళ్లకు ఉపాధిహామీ పథకంలో రూ.2కోట్లతో సీసీరోడ్డు నిర్మాణం, రూ.14లక్షలతో విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఈ పనులు ప్రారంభించనున్నారు. మచ్చుపేటలో అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరించనున్నారు.

అభివృద్ధి పనుల వివరాలు..

- మంథని మండలం ఎక్లాస్‌పూర్ నుంచి ముత్తారం మండలం ఖమ్మంపల్లి వరకు ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణానికి రూ.11.90కోట్లు.
- ముత్తారం మండలం ఓడెడ్ నుంచి మంథని మండలం గంగాపురి వరకు రోడ్డు నిర్మాణానికి
- రూ.60కోట్లు.
- మండలంలోని ఓడెడ్ నుంచి ఖమ్మంపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి రూ.30కోట్లు.
- మండలంలోని 14గ్రామ పంచాయతీలో సీఆర్ఆర్ నిధుల కింద ఎస్సీ కాలనీలో సీసీరోడ్ల నిర్మాణాలకు రూ.97లక్షలు.
- ఉపాధిహామీ పథకంలో గ్రామాల సీసీరోడ్లకు
- రూ.4.50కోట్లు.
- ఖమ్మంపల్లి నుంచి జయశంకర్ భూపాలపల్లి
- జిల్లాకు వెళ్లడానికి రూ.33.70కోట్లు మంజూరు చేసింది.
- మండలంలోని ధర్యపూర్ మోడల్ స్కూల్‌కు రూ.కోటి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మౌలిక వసతుల కల్పనకు రూ.50లక్షలు.
- అడ్రమాబాద్ నుంచి పారుపల్లి మీదుగా పోతారం వెళ్లే రోడ్డులో రెండు బ్రిడ్జిల నిర్మాణానికి రూ.4.12కోట్లు.

సంక్షిప్త వార్తలు

• విద్యుదాఘాతానికి గురై గేదెలు మృతి

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన రామగిరి నర్సయ్యకు చెందిన మూడు గేదెలు గ్రామ శివారులో విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడ్డాయి. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం తన మూడు గేదెలను రోజులాగే శనివారం మేతకోసం వదిలిపెట్టాడు. రాత్రి అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆదివారం చుట్టుపక్కలా వెతకగా గ్రామ శివారులోని ముళ్లపొదల్లో గేదెలు మృతిచెంది కనిపించినట్లు తెలిపారు. ముస్త్యాల గ్రామ సబ్‌స్టేషన్ నుంచి పెద్దంపేట గ్రామానికి వేసిన 11కేవీ విద్యుత్ లైన్ తీగలు ప్రమాదవశాత్తు తగిలి మృతి చెందినట్లు బాధితుడు పేర్కొన్నారు. విద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్ లైన్‌మెన్, సిబ్బంది వచ్చి పరిశీలించి వెళ్లినట్లు చెప్పాడు. ప్రభుత్వం, విద్యుత్ అధికారులు స్పందించి పరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు నర్సయ్య, గ్రామ మాజీ సర్పంచ్ చింతపట్ల నాగరాజు కోరారు.

• చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రామగిరి: మండలంలోని కల్వచర్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందనట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన ములకల ఆశాలు కుటుంబ సభ్యులతో కలిసి కారులో వేములవాడ వెళ్లాడు. దర్శనం అనంతరం ఇంటికి వస్తుండగా కల్వచర్ల శనివారం రాత్రి ట్రాక్టర్‌ను ఢీకొన్నారు. పెద్దపల్లి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆశాలు ఆదివారం మృతి చెందాడు. మృతుడి కూతురు సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రకుమార్ పేర్కొన్నారు.

• లాడ్జిలో గొడవ..

గోదావరిఖని: స్థానిక బస్టాండ్ సమీపంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పక్కన ఉన్న ఓ లాడ్జిలో యువకులు మద్యం మత్తులో గొడవకు దిగినట్లు సమాచారం. బర్త్‌డే కోసం లాడ్జ్‌లో ఓరూం తీసుకుని వేడుకలు జరుపుకుంటుండగా వీరి మధ్య మాటామాటా పెరిగి గొడవ పడ్డట్లుగా తెలిసింది. ఈక్రమంలో అద్దం పగిలి గాయాలయ్యాయి. లాడ్జి గదిలో పడిన రక్తం మరకలను శుభ్రం చేస్తుండగా లాడ్జ్ ఓనర్ చూసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి నలుగురిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ విషయంలో ఈవివాదం జరిగినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది.

• 19న ఓదెలలో జూనియర్ సివిల్ కోర్టు ప్రారంభం

ఓదెల: మండల కేంద్రం ఓదెలలో 19న ఉదయం 10:30 గంటలకు జూనియర్ సివిల్ కోర్టు ప్రారంభించనున్నట్లు రిజిస్ట్రార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాలు, పోలీస్‌స్టేషన్ల ప్రజలకు అందుబాటులో ఉండటం కోసం కోర్టు ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది.

• అదుపు తప్పి లారీ బోల్తా

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి రాజీవ్ రహదారి బసంత్‌నగర్ రైల్వే వంతెన దారి మైసమ్మ దేవాలయం దాటిన తర్వాత మూలమలుపు వద్ద ఆదివారం కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్, క్లీనర్‌కు స్వల్పంగా గాయాలయ్యాయి.

• కులవివక్ష లేని రాజ్యం రావాలి

సుల్తానాబాద్: కులవివక్ష లేని రాజ్యం రావాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యంరావు అన్నారు. పట్టణంలోని పూసాల రైస్‌మిల్ అసోసియేషన్ కార్యాలయం నుంచి ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలించడంతో పాటు గ్రామాలు, పట్టణాల్లో కుల వివక్ష లేనప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 6 నుంచి 14 వరకు సామాజిక న్యాయసాధన క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కుల నిర్మూలన జరిగి, మనుషులంతా సమానమనే చైతన్యాన్ని కార్మిక వర్గంలో కల్పించడం కోసం, అణగారిన వర్గాలకు అండగా నిలవడం కోసం ఈ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బైక్ ర్యాలీలో మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, రైస్‌మిల్ గుమస్తాల యూనియన్ అధ్యక్షుడు మాతంగి రాజమల్లు, మున్సిపల్ యూనియన్ నాయకులు మహంకాళి మల్లేశ్, లక్ష్మణ్, సురేశ్, రైస్‌మిల్ ఆపరేటర్ల సంఘం ఉపాధ్యక్షులు కిరణ్, బండారి స్వామి, కొల్లూరి రాజు, శ్రీను, భరత్, బండారి తిరుపతి, అజీజ్, మహేశ్, రాజు, సతీశ్, వసంత్, సంతు, మల్లేశ్, సాగర్, శివప్రసాద్, రాజయ్య, రాజమౌళి, వెంకటస్వామి, ఇమ్రాన్, బండి ఓదెలు, లక్ష్మణ్, మల్లేశ్, ఆరెపల్లి సురేశ్, సది, గుమస్తాల సంపత్, అనిల్, అజయ్, వెంకటేశ్, సత్యం, రమేశ్, ప్రశాంత్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సూర సమ్మయ్య

పాలకుర్తి: మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఆధ్వర్యంలో జీడీనగర్ బస్టాండ్ వద్ద శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం శ్రీపాదరావు స్మారకార్థం స్థానికంగా చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేశారు. నాయకులు కుమార్‌గౌడ్, రాము, శంకర్, రమేశ్, సురేశ్, సత్యనారాయణ, సంజీవ్, శంకర్, రాజేశం, మహేందర్, ఫయాజ్, అంజినాయక్, నర్సింహులు, రాజేషం పాల్గొన్నారు.

సామాజిక న్యాయం సాధించేదాకా పోరాటం



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: సమాజంలో దోపిడీ, అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు అన్నారు. పెద్దపల్లిలోని బస్టాండ్ వద్ద ఆదివారం సామాజిక న్యాయసాధన పోరాట పిలుపులో భాగంగా నిరసన వ్యక్తం చేసి పట్టణ వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 6 నుంచి 14దాకా రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేసి శ్రమదోపిడికి పాల్పడుతున్నాయని ఆరోపించారు. నాయకులు సీపెల్లి రవీందర్, ఎండీ ఖాజా, సాగర్, నరేశ్, అశోక్, శ్రావణ్, నవీన్, ముస్తఫా, ప్రశాంత్ ఉన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే అవసరం

సుల్తానాబాద్: ఆత్మరక్షణకు కరాటే సాధన అవసరమని మార్షల్ ఆర్ట్స్ బ్లాక్ బెల్ట్ మాస్టర్ వసంత్ కుమార్, ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అన్నారు. పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఆదివారం ఒకినవ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంస్థ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ వసంత్‌కుమార్ హాజరయ్యారు. కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో విజయం సాధించిన క్రీడాకారులకు బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కరాటే కోచ్ కనకేశ్, పీఈటీలు సత్యం, ఇక్బాల్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఆకెనపల్లి గ్రామంలో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మడ్డి తిరుపతిగౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అయోధ్యసింగ్‌ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవొద్దన్నారు. అదేవిధంగా కొనుగోళ్ల సమయంలో తప్ప, తాలు పేరుతో ఎలాంటి కోతలు విధించొద్దని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, కాంగ్రెస్ మండల కోఆర్డినేటర్ గాదె సుధాకర్, గంగాధరి శ్రీనివాస్‌గౌడ్, ఐలవేణి అనసూర్య, పూదరి స్వామి, ఆకుల రాజేశం ఉన్నారు.

సింగరేణి వార్తలు

బొగ్గుబ్లాకులను సింగరేణికే కేటాయించాలి



వినతిపత్రం అందజేస్తున్న జనక్‌ప్రసాద్

గోదావరిఖని: కోయగూడెం, సత్తుపల్లి బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ కోరారు. కేంద్ర బొగ్గుగనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. సంస్థలో నూతన ఓసీపీ గనుల అనుమతి ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఈ ఏడాది 76మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. అయితే 2032–33 నాటికి 39గనుల్లో 22 గనులు మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, కొత్త బొగ్గు బ్లాక్‌లు కేటాయించని పక్షంలో 2047 నాటికి ఉత్పత్తి సామర్థ్యం 35 మిలియన్ టన్నులకు తగ్గిపోయే ప్రమాద ముందన్నారు. కొత్తగా ప్రతిపాదించిన పలు ఉపరితల గనులు –పీవీఆర్‌వోసీపీ, జీడీకే–11ఓసీ, కేకే–1,5 ఓసీ, చెన్నూర్ ఓసీ, తాడిచర్ల ఓసీ–2, శ్రావణ్‌పల్లి ఓసీ, సత్తుపల్లి బ్లాక్–3 ప్రారంభించేందుకు తొందరగా అనుమతులు మంజూరు చేయాలని కోరారు. బొగ్గుగనులకు సంబంధించిన అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు. నాయకులు నర్సింహారెడ్డి, వికాస్‌కుమార్‌యాదవ్ ఉన్నారు.

సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం ఇస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

గోదావరిఖని: సింగరేణి సంస్థలో ఉద్యోగ విరమణ పొందిన అధికారులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసుదేవరావు కోరారు. ఆదివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందించారు. 11వ వేజ్‌బోర్డులో పెరిగిన వేతన బకాయిలు ఇప్పించాలని కోరారు. కార్పొరేట్ హాస్పిటల్‌లో సీపీఆర్ఎంఎస్ కార్డు ద్వారా మెరుగైన వైద్యం అందించాలని, నగదు చెల్లింపు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ విరమణ పొందిన కార్మికుడి ఖాతాలో ఏటా రూ.25వేలు డిపాజిట్ చేయాలన్నారు. రిటైర్డ్ కార్మికులకు ప్రతీనెల మెడిసిన్ నిమిత్తం అందుబాటులో ఫార్మసీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణిలో ఉన్న అన్ని ఆసుపత్రుల్లో సీపీఆర్ఎంఎస్ కార్డుతో సంబంధం లేకుండా రిటైర్డ్ కార్మికులకు వైద్యం అందించాలని కోరారు. మిగులు క్వార్టర్లు శాశ్వతంగా కేటాయించాలని, రిటైర్డ్ కార్మికులకు 200గజాల ఇంటి స్థలం ఇవ్వాలని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. నాయకులు జేవీ దత్తాత్రేయులు, కోల్ పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షుడు కేఆర్‌సీ రెడ్డి, బాబురావు, వేణుమాధవ్, సత్యనారాయణరెడ్డి, శ్రీధర్‌రావు, బీఎంఎస్ నాయకులు పులి రాజారెడ్డి ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సుల్తానాబాద్‌రూరల్: ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు

సుల్తానాబాద్‌రూరల్: చిరకాలం ఉండేదే చిన్ననాటి స్నేహం అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలో 1980–81లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మండలంలోని నర్సయ్యపల్లి ఫొటో ఫాంలో ఆదివారం ఒకే వేదికపై 44ఏళ్ల తర్వాత కుటుంబసమేతంగా కలుసుకున్నారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను, ముఖ్య అతిథి ఎమ్మెల్యే, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్యగౌడ్‌ను సన్మానించారు. పూర్వ విద్యార్థులు ప్రకాశ్‌రావు, నగునూరి అశోక్, దన్నాయక్ శ్రీనివాస్‌రావు, కొల్లూరి అశోక్, రవీందర్, స్వామి ఉన్నారు.

పాలకుర్తి: మండలంలోని కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2013–14లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను గౌరవంగా సన్మానించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఉపాధ్యాయులు సత్యనారాయణగౌడ్, సరేందర్, రవినందన్ రావు, సుజాత, అనిల్‌కుమార్, చంద్రశేఖర్, సీఆర్‌పీ సతీశ్ పాల్గొన్నారు.



పాలకుర్తి: 2013-14 బ్యాచ్ విద్యార్థులు

శ్రీపాదరావు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



కాల్వశ్రీరాంపూర్: నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు



సుల్తానాబాద్‌లో..

కాల్వశ్రీరాంపూర్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ స్పీకర్‌గా స్వర్గీయ శ్రీపాదరావు ప్రజలకు విశేష సేవలందించారని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాలనీలోని షాపింగ్ కాంప్లెక్స్ చౌరస్తా వద్ద గల శ్రీపాదరావు విగ్రహానికి నివాళి అర్పించారు.

జూలపల్లి: శాసనసభ మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతి జూలపల్లిలో మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని నెహ్రూ విగ్రహం వద్ద శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.



ముత్తారం: నివాళి అర్పిస్తున్న శ్రీనుబాబు

ముత్తారం: మండలంలోని కేశనపల్లిలో శ్రీపాదరావు విగ్రహానికి శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పూలమాల వేసి నివాళి అర్పించారు.